# ఆడపిల్ల తండ్రి

గోవిందరాజు సీతాదేవి



కరుణని చూడటానికి పెళ్ళి క ుకూ అతని తల్లి , తండ్రీ, చెల్లెలూ, వచ్చా చూశారు. వారి ముఖాలు తృప్తిగా వున్న ం కన్పించి కరుణ తల్లి కామేశ్వరమ్మ ' ు కొండల వాడా వెంకటరమణా ఈసారై ఈ సంబంధం కల్పి వచ్చేలాచేసి మమ్మల్ని ట్టెక్కించు" అని మనసులో దణ్ణం పెట్టుకుంద

' పెళ్ళి కొడుకు శానే వున్నా ు సుమా ' అనుకున్నారు అందరూ కాఫీ,పల ారాల అనంతరం పెళ్ళికొడుకు వారు లేచ ు. కరుణ తండ్రి ప్రకాశరావు పెళ్ళిళ్ళ పే య్య వైపు ప్రశ్నార్థకంగా చూశాడు.

' నే కొంత దూరం వరకు సాగనంపి విషయం కనుక్కు వస్తా ' అని చెప్పి గంట తర్వాత తిరిగి వచ్చాడు.

'ఏమన్నారు?' భార్యా భ ిద్దరు యేక కంఠంతో అడిగారు.

"నచ్చక యేం చేస్తుంది! మన కరుణమ్మకి కన్ను ఒంకరా! కాలు ఒంకరా!" అన్నాడు, తాపీగా.

"యే వంకరా లేని ఆడపిల్లలు కోకొల్లలుగా వున్నారయ్యా. వాళ్ళకి సంబంధాలు త్వరగ కుదిరి చస్తున్నాయా " ప్రకాశరావు విసుక్కున్నాడు.

"వూరి వారి సంగతి మనకి యిప్పుడనవసరం. మనమ్మాయి వారికి నచ్చి నట్లే అని నాఅభిప్రాయం...."

"నీ బోడి అభిప్రాయం అలావుంచి సూటిగా చెప్పు"

"ప్రకాశరావు గారూ మీరు ఆడపిల్ల తండ్రి గారు. ప్రతీదీ అడక్కూడదు"

"నాకు డొంక తిరుగుళ్ళు నచ్చవు, పిల్ల నచ్చింది సరే కట్నం అమాంబాపతు యిస్తాం అన్నాం. వారందుకు ఆమోదించారు యిది వరకే. అయితే శుభస్య శీఘ్రం అన్నారు పెద్దలు. లగ్నాలు పెట్టించెయ్యి."

"ఆ....ఆ....అలాగే కానీలగ్నాలు పెట్టించే ముందు...."

"అమ్మాయి నచ్చింది" అన్న వారిమాట పేరిశాస్త్రి వోటంట చాటుగా నిల్చుని విన్న కరుణ మనస్సు ఆనందంతో గబ గబా వచ్చి తన మంచం మీద వాలి పోయింది. అంతక్రితం తనని చూసి వెళ్ళిన పెళ్ళి కొడుకు లందరనీ గుర్తు తెచ్చుకోసాగింది. కొందరు అమ్మాయి నచ్చలేదన్నారు, కొందరు పోస్ట్ గ్రాడ్యుయేట్ కాదన్నారు. వుద్యోగంలేదని కొందరంటే జడ పొట్టిగా వుందని మరి కొందరన్నారు. లావుగా వుందనీ, పొట్టిఅనీ యిలా చాలా పేర్లు పెట్టారు. కట్నం చాలదని కొందరు వెళ్ళిపోయారు.పోతే పోయారు. ఖాయం కాబోతున్న యితను చాలా నచ్చాడు తనకి.

అన్నింటికీ తల వూపుతూంటే "మాటలు రావా" అన్నట్లు చూసి నవ్వేశాడు. అప్పుడు తనకి చాలా సిగ్గనిపించింది. అమ్మయ్య—ఈ రోజుతో ఈ పెళ్ళి చూపుల బాధ నుంచి విముక్తి కల్గింది అని సంతోషపడసాగింది. వరండాలో ప్రకాశరావుగారూ కామేశ్వరమ్మ పేరి శాస్త్రిని లగ్నాలు త్వరగా పెట్టించి పుణ్యం కట్టు కోవయ్యా అంటున్నారు.

పేరిశాస్త్రి "అలాగే అలాగేకానీ—వారికి.... యింకా కొన్ని కోరికలువున్నాయి. అవి యిదిగో చిత్తగించండి" అంటూ చీటీ అందించాడు ప్రకాశరావు దాన్ని తీసుకుని కిందనించి పైకి చూశాడు.

"ఈ కోరకలన్నీ యెవరివీ అన్నాడు."


"వుమ్మడిగా అంటే అందరివీ అని అర్థం."

"ఏమిటండీ అదీ" ఆత్రుతగా అడిగింది కామేశ్వరమ్మ.

"మనపిల్లని వాళ్ళబ్బాయికి చేనసు కున్న తర్వాత అమ్మాయితో పంపవలసినే 'సారె' వివరాలురాశారు అంతే.

"అంతేకదా మనం మాత్రం వూరిపిల్లని యెలా పంపిస్తాం— పెట్టె, పక్క బట్టలూ మర చెంబూగ్లాసూ కంచం కొన్ని చీరెలూ పసుపూ కుంకం పళ్ళు బొమ్మలూ వగైరాపంపటం ఆచారమేగా. అందులో తక్కువ చేయం అని చెప్పండి" తేలిగ్గా చూస్తూఅంది.

"ఓసి పిచ్చిమొహమా నువ్వు చెప్పేది పాత కాలం ఆచారాల సంగతి—యిప్పటి కాలానికి సరిపోదది. యీ నవీన యుగంలో ఆడపిల్ల




యిచ్చేదిపసుపూకుంకంపళ్ళూకాదే బీరువాలూ సోఫాసెట్లూ, కుక్కర్లూ, కాఫీఫిల్టర్లూ, ఫ్రిజ్ లూ ఫానలూ వగైరా. అవన్నీ ఒక్కటీ వదల కుండా వారికికావాలట."

"అమ్మో అవన్నీ మనలాంటి సామాన్యులం యెలా కొనగలం"

"ఆ విషయాలు వారి కనవసరం కదూ."

మనం పాతికేళ్ళుగా సంసారం చేస్తున్నాం. మీరు చెప్పిన వాటిలో సగంఅన్నా కొనక్కో లేకపోయాం. మరి పిల్లకి యెక్కడినించి తేగలం? "

"అవేకాకుండా గాస్ స్టవ్ తో సహా కావాలట"

కానీ వీటన్నింటికీ యెన్ని వేలైతే సరిపోతుంది! ఆ డబ్బు కావాలంటే యెవరింటికి కన్నంవెయ్యను" ప్రకాశరావుకోపాన్ని ఆపుకోలేక పోయి అన్నాడు.

"మీరలా .... కోపగించు కుంటే .... ఎలా చెప్పండీ"

"కడుపు మండితే కోపంరాక మరేం వస్తుందయ్యా"

"ఆడపిల్ల తండ్రులు అయికూడా...."

"తొందరపడకూడదు అంటారు సరే—శాంతంగానే మాట్లాడుతాను. నాకు తెలియకడుగుతా యివన్నీయిచ్చి పిల్లని వారింటికి పంపటం యెందుకూ ఆ కుర్రాడినే నాయింటికి తెచ్చుకుంటే పోలా"

"మీరు అలా మాట్లాడటం మాని నే చెప్పేది కాస్త వినండి"

"చెప్పు"

"శాంతంగా వింటారు కదూ, మన అబ్బాయి పెళ్ళికి వున్నాడుకదూ ఈ పెళ్ళి కొడుక్కంటే యింకాస్త మంచి వుద్యోగమే చేస్తున్నాడు కదూ, వాడికి పిల్లనిస్తాం అంటూ ఆడపిల తండ్రులు మనింటి చుట్టూ తిరుగుతూన్నారు కదూ! "

"వస్తూన్నారు. అయితే?"

"మనకి నచ్చినపిల్ల తల్లిదండ్రులనిఈ కోరికన్నీ మనం కోరి అలా తీసుకుని యిలా వీరికిస్తాం. యిలా చాలామంది చేస్తారు. ఆలోచించండి."

"ఛీ ఛీ మానవత్వం లేని కోరికలు నేర్చావు. అయినా మన అబ్బాయి పెళ్ళి యిష్టం నా యిష్టం కాదు, వాడియిష్టమే. చాలా సార్లు చెప్పాను గుర్తు లేదూ"

"ఆ అవన్నీ యేవో ఒట్టిమాటలు. అదీకాక రేపు పెళ్ళి ఖాయం కాపోయి ఈ కట్నాల వల్ల జరక పోతూందంటే వాడికి బాధ కదూ. వాడికీ చెల్లెలిపెళ్ళి చేయటంలో బాధ్యత లేదూ కరుణ పెళ్ళి కోసం దాచిన డబ్బులో వాడి పైగి చదువులకి అవసరంపడితే ఖర్చు చేయలేదూ" అంది కామేశ్వరమ్మ.

ప్రకాశరావు భార్యవైపు జాలిగా చూచాడు.

"ఓసి పిచ్చిదానా, ప్రపంచపు పోకడ తెలియనిదానా నీ పుత్రరత్నం ఇంట్లోనే వున్నాడుగా పిలిచి యిప్పుడే అడుగు" అన్నాడు.

కామేశ్వరమ్మకి ధైర్యం వచ్చింది.

"బాబూ యిలా ఒ సారి రారా!" అంది.

పక్కడ నుంచి లేవకుండానే చదివే పుస్తకాన్ని చేతగే పట్టుకుని వచ్చాడు బాబు. అన్నగారి కేక వచ్చిన కరుణ గది గడప దగ్గరే ఆగిపోయింది.

పేరిశాస్త్రి విషయం అంతా వివరించాడు. బాబు అంతా శాంతంగా విన్నాక !"యిప్పుడు నేనేం చెయ్యాలమ్మా" అన్నాడు తల్లితో

"మేం చెప్పినట్లు వినాలి. మేం చూసిన పిల్లని పెళ్ళి చేసుకోవాలి"

"అదెలా కుదురుతుంది నా గర్ల్ ఫ్రెండ్ రాధని పెళ్ళి చేసుకుంటానని ప్రామిస్ యెప్పుడో చేసేశాను." అన్నాడు ముఖం వంచుకొని.

"నువ్వు రాధని చేసుకున్నా మాధవుని చేసుకున్నా అభ్యంతరం లేదుకానీ నీ చెల్లెలికి మగపెళ్ళివారు కావాలన్న వన్నీ నీ అత్తగారింట్నుంచి రాధ తెస్తుందా?"

'రాధ పేదింటి పిల?'

"మనము పేద వాళ్ళమే కనుకనే కట్నం యెక్కువ యివ్వలేని కారణంగా కరుణ పెళ్ళి కాకుండా పాతికేళ్ళు దాటినా మనింట్లోనే వుండిపోయింది. కరుణ పెళ్ళి బాధ త మాతో బాటు నీ మీదా వుంది. చెప్పు. యిప్పుడేం చేయాలి."

"పెళ్ళి చేయగలిగిన శక్తి లేనప్పుడు మీరు ఆడపిలని కనడం పొరబాటు"

ప్రకాశరావు విసురుగా లేచి చాచి చెంప పగిలేలా కొట్టాలనుకొని ఆగి, బాబు రోషంగా చూస్తూ అన్నాడు.

"యిప్పుడు నేనేం తప్పు మాటన్నాను డాడీ"

"మీ తరం వాళ్ళకి ప్రేమలు గర్ల్ ఫ్రెండ్స్ తప్ప బాధ్యతలు తెలియవురా

తెల్సుకోవాలన్న తపన కూడా లేదు. తల్లిదండ్రులతో యెలా మాట్లాడాలో కూడా తెలియని మీరు... నోటికి వచ్చినట్లు వాగుతారు ఛీ ఛీ....కావుడూ చూశావుగా నీ కొడుకు వాలకం....చాలు యిక్కడినించి పొమ్మను. వెంటనే పొమ్మను" అరిచాడు ప్రకాశరావు.

"మీ కూతురు సమర్థురాలైతే యెవరినో ఒకరిని ప్రేమించి పెళ్ళాడి మీకు ఈ ఖర్చు తప్పించేది. అది ఒట్టి వెర్రిగొడ్డు...."

"బాబూ....నోరుముయ్యరా....నీ సామర్థ్యానికి చాలా సంతోషం వెళ్ళు....పోముందు.

మా కాలంలో నేను నీఅంత వున్నప్పుడు నా తండ్రి పోతే ఇంటి బాధ్యత నెత్తిన వేసుకుని వితంతువైన మేనత్తనీ ఆమె కొడుకులనీ నేను సాకాను, వాళ్ళకో దారి చేశాను. యిద్దరు తమ్ముళ్ళని తండ్రిలేని లోటు తెలియకుండా పోషించి వుద్యోగాలు చూపి పెళ్ళిళ్ళు చేశాను. కానీ నీలా నా తల్లిని బుద్ధి లేని ప్రశ్న వెయ్యలేదు. వెళ్ళు....నా కూతురి పెళ్ళి కాకున్నా ఫర్లేదు. ఓ వుద్యోగం వెతుకుతాను. ఆ తర్వాత....దేవుడున్నాడు."

ప్రకాశరావు గొంతు బొంగురు పోయింది.

పేరిశాస్త్రి కళ్ళలోను నీళ్ళు తిరిగాయి. ప్రకాశరావుగారు శాంతాన్ని తెచ్చుకుంటూ అడిగాడు

"శాస్త్రిగారూ మీకు ఆడపిల్లలున్నారా!"

"వుంది ఒక అమ్మాయి."

"పెళ్లి చేశారా."

"లేదు,"

"చిన్న పిల్లా."

"కాదు వయస్సు ముప్పైదాటింది "

"అలాగా! యెందరో ఆడపిలలకి పెళ్లిళ్ళు పదిర్చే మీరు మీ పిల్ల పెళ్లి చేయలేకపోయారా! ఎందువల్ల."

"పేదరికం కావచ్చు.... నా అసమర్థత కావచ్చు"

"శాస్త్రిగారూ మీకుబాధ కల్గించాన."

"లేదుకానీ...." ఆయన కంఠం తీర

పోయింది.

"చెప్పండి యేమైంది"

"నేను పెళ్ళి చేయాలని విశ్వప్రయత్నం చేశాను కల్సిరాలేదు. లోకులు కాకుల్లా పొడుస్తూంటే ఆ బాధనీ అవమానాన్నీ భరించలేక ఒకరోజు నా కూతురి చేతులు పట్టుకుని గోదావరిలోకి దూకేయడానికి వెళ్ళాను"

"యేమండి నన్నా తీసకుని చెప్పేనా పోమ్మా" అని

"ఆ పని నేను చేయలేను నాన్నా, నా కోసం ఈ కుటుంబానికి తలవంపులు తేలేను. నన్ను అని పుత్తడి బొమ్మ పెట్టి ఆ రాత్రే పుట్టింటి నుంచి వచ్చి పోయిందండీ ప్రకాశరావుగారూ" శాస్త్రి వెక్కి వెక్కి యేడవసాగాడు,

"ఆ.... అలా జరిగిందా" ప్రకాశరావు, కామేశ్వరమ్మ అయిన్ని వూరడిసూ ఆమాటలన్నీ కరుణ వినలేదుకదా! అన్నట్టు వెనక్కి తిరిగి చూశారు కరుణ చాలా సేపటి నుంచి అక్కడే వింటున్నది అన్నది గ్రహించారు

"అమ్మా కరుణా " అన్నారు దగ్గరగా.

"నాన్నా నా గురించి భయపడకండి నేను పిరికిదాన్ని కాను. పెళ్ళి తప్పనా దిగులుపడను, ధైర్యంగా నిలుస్తాను. ఆ పెళ్ళి నేను చేసుకోదలిస్తే అప్పుడు చేసుకుంటాను. నాన్నా నా పెళ్ళికోసం దాచిన డబ్బుతో యేదైనా బిజినెస్ చేస్తాను మీకున్నారుగా, నా భయం లేదు" నిబ్బరంగా అంటూన్న కూతుర్ని తల్లిదండ్రులు అమాంతం కావలించుకున్నారు.

కొన్నాళ్ళు గడిచిపోయినాయి. బాబు తండ్రిని అడిగాడు.

"నాన్నా రాధ.... పెళ్ళికోసం తల్లిదండ్రులు తొందర పడుతున్నారు. ఏం చెప్పను"

"పెళ్ళి సింపుల్‌గా చేయమని చెప్పు రాధని కోడలిగా ఈ యింటికి తీసుకురా బాబూ. నేనారోజు తొందర పడ్డానికి కారణం కరుణపెళ్ళి ఆగిపోయిందనే బాధతో మాత్రమే. కొడుకు ఓ ఆడపిల్ల తండ్రి బరువుని తీర్చ పడుస్తున్నందుకు గర్వపడుతున్నాను. నిన్ను అభినందిస్తున్నాను కరుణ మిగతా ఆడపిల్లలా బేలతనం ప్రదర్శించనందుకు తండ్రిగా సంతోష పడుతున్నాను-కాలాన్ని బట్టి ఆచారాలని మార్చుకోవటం అవసరం బాబూ." సంతోషంగా ఆశీర్వదించాడు ప్రకాశరావు కొడుకుని.

రాధ కూడా వుద్యోగంలో చేరింది. కరుణ పుస్తకాల షాపు తెరచింది. లాభం వస్తే కాస్త వస్తోంది. ఓ రోజు షాపులో వున్న కరుణ దగ్గరకి ఓ యువకుడు వచ్చాడు.

'ఏం బుక్స్ కావాలి' అలవాటుగా అడిగింది.

"నన్ను గుర్తుపట్టలేదూ! నేను ప్రకాశ్‌ని".

"ప్రకాశ్... మీకు నాతో ఏం పని"

"నేను గుర్తుకి వస్తే నేను వచ్చిన పనీ మీకు గుర్తుకి వస్తుంది మొదటగా సారీ చెప్తున్నాను. మిమ్మల్ని పెళ్ళి చూపులు చూసి వెళ్ళి మా పెద్దలు ఏవేవో కోరికలు కోరితే మీ పెద్దలు అవి తీర్చలేకుంటే నేను మౌనంగా వూరుకోలేక, అలా అని ముందుకు రాలేక సతమతమయ్యాను యిన్నాళ్ళూ. నా వుద్దేశ్యం క్లుప్తంగా చెప్పాలని వచ్చాను. యిప్పటికైనా నేనెవరో అర్థమయి వుంటుంది అనుకుంటాను."

"అర్థమయితే అయింది కాని మీ గొంతెమ్మ కోరికలని తీర్చే ఆర్థిక స్తోమత రాలేదు, రాదు. మీరు వెళ్ళవచ్చు"

"అవన్నీ నాకు అక్కరలేదు. మీరు కావాలి, యిదే నా నిర్ణయం. మీ జవాబు కావాలి, పెద్దలతో సంప్రదించాలా. అయితే మరో సారి కల్సుకుంటాను."

"ఆలోచించాలి" అంటూ నాలుగు సార్లు తిప్పింది. అయినా అతను అయిదోసారి వచ్చాడు, కరుణ నవ్వేసింది అతను అమ్మాయ్య అని పైకి అన్నాడు.

"పెళ్ళిళ్ళు అనేవి పెద్దల చేతుల్లోంచి మన చేతుల్లోకి వస్తే" అంటూ ముందుకొచ్చాడు.

"ఆడపిల్లల తండ్రులు తేలిక పడతారు" అని నవ్వేసింది కరుణ


బాపు వ్యంగ్యచిత్రాలతో

బారిష్టర్ పార్వతీశం

మొక్కపాటి నరసింహశాస్త్రి

కడుపుబ్బ నవ్వించే హాస్యోక్తులతో
రంగుల బాపు ముఖచిత్రములతో
'బారిష్టర్ పార్వతీశం' 3 భాగములుగా ముద్రింపబడి
కాపీలు వెలువడినవి.
విశేష పాఠకుల ఆదరణ పొందిన మొక్కపాటి రచనని పదిసంవత్సరాల తరువాత అందిస్తున్నాం

బారిష్టర్ పార్వతీశం 1వ భాగం... 12-00
బారిష్టర్ పార్వతీశం 2వ భాగం. 15-00
బారిష్టర్ పార్వతీశం 3వ భాగం. 15-00
సమగ్రసంపుటి (3 భాగములు కలిపి) 40-00

పుస్తకం ఖరీదు M.O. ద్వారా పంపినవారికి పోస్టు ఖర్చులకు మాత్రం వి.పి.పి. ద్వారా పంపబడును

ద్వితీయ ముద్రణ

చదరంగం

(అంతర్జాతీయ విధానం)

రచయిత: ఆరుద్ర

అంతర్జాతీయ విధానంలో ఆట నేర్చుకొనేవారికి ఆట ఎలా మొదలు పెట్టాలి, పావులు ఎలా నడపాలి, ఆటలో గజతురగ బలాలు, ఎత్తుగడలు అభివృద్ధి చేసుకోవడానికి ఈ పుస్తకం ఎంతగానో ఉపయోగపడుతుంది.

వెల. రూ. 15-00

ఈ పుస్తకముతోపాటు చదరంగం పటము ఉచితం

DOLPHIN PUBLICITY

నవోదయ స్టూడెంట్స్ బుక్ సెంటర్

ఏలూరు రోడ్డు... విజయవాడ-2. ఫోన్ 62222